# Joint Press Release of the 15th Round of China-India Corps Commander Level Meeting

March 12, 2022

---

# చైనా-భారత్ 15వ విడత కోర్ కమాండర్ స్థాయి సమావేశం యొక్క ఉమ్మడి పత్రికా ప్రకటన

మార్చి 12, 2022

చైనా-భారత్ 15వ విడత కోర్ కమాండర్ స్థాయి సమావేశం, భారత్ వైపున ఉన్న చుషుల్-మోల్డో సరిహద్దు భేటీ పాయింట్ వద్ద 2022 మార్చి 11న జరిగింది. పశ్చిమ సెక్టార్‌లో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఇరు పక్షాల మధ్య 2022 జనవరి 12న జరిగిన మునుపటి విడత చర్చలను వారు ముందుకు తీసుకెళ్లారు. మిగిలిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకోవడం కోసం దేశాధినేతలు అందించిన మార్గనిర్దేశానికి అనుగుణంగా, వారు ఈ విషయంలో వివరణాత్మకంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఇటువంటి పరిష్కారం అనేది పశ్చిమ సెక్టార్‌లోని ఎల్ఏసీ వెంబడి శాంతి మరియు ప్రశాంతతలను పునరుద్ధరించడంలో సహాయపడుతుందని అలాగే ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని సులభతరం చేయడానికి వీలు కల్పిస్తుందని వారు పునరుద్ఘాటించారు.

తాత్కాలికంగా పశ్చిమ సెక్టార్‌లో క్షేత్ర స్థాయిలో భద్రత మరియు సుస్థిరతను కొనసాగించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. మిగిలిన సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించడానికి సైనిక మరియు దౌత్య మార్గాల్లో చర్చలను కొనసాగించాలని వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**మార్చి 12, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.